క్లుప్తంగా

టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం



తిరుమల: పుణెకు చెందిన బిగాస్ ఆటోమొబైల్స్ ఎండీ హేమంత్ కాంద్రా, ఉపాధ్యక్షుడు సతీ శెట్టితో కలిసి శనివారం టీటీడీకి రూ.1.50 లక్షల విలువైన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందజేశారు. శ్రీవారి ఆలయం ఎదుట పూజలు నిర్వహించి ద్విచక్ర వాహనం తాళాలను టీటీడీ రిసెప్షన్ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల డీఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

తిరుమల: శేషాచలం అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వెలుగు చూసింది. తిరుమల టూటౌన్ పీఎస్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు రింగ్ రోడ్డు వద్ద ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ వెనుక ఉన్న అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని సంవత్సరాల యువకుడు(23) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని గుర్తింపు ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎటువంటి ఆధారాలు లభించలేదు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం తిరుపతి ప్రభుత్వ ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. ఆత్మహత్యపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రుయాలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న వైద్యులు

తిరుపతి తుడా: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శనివారం తిరుపతి రుయా ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి వైద్యుల నుంచి స్పందన లభించింది. అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలువురు వైద్యులతోపాటు వైద్య విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ముందస్తుగా నిర్వహించిన అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పీవీ రమణమూర్తి, కోశాధికారి డాక్టర్ ఎంపీ హరిబాబు, రుయా ఏఆర్ఎంఓ హరికృష్ణ, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మల్లికార్జున, శేఖర్ యాదవ్, ధరణి పాల్గొన్నారు.

వేద భాష్యాలను పరిరక్షించాలి



మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి

తిరుపతి సిటీ: వేద భాష్యాలను, వైదిక సాంప్రదాయాలను పరిరక్షించి వాటి విశిష్టతను ప్రపంచానికి అందజేయాల్సి అవసరముందని వేదిక్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్వీ వేదిక్ వర్సిటీలో వేద భాష్య విభాగం ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ పరిరక్షణపై పండితుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ కంచి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆజ్ఞ మేరకు ఈ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈ సదస్సులో బ్రహ్మశ్రీ గోలి సుబ్రమణ్యశర్మ, రామకృష్ణ సోమయాజి, శ్రీనాథాచార్యులు, అధ్యాపకులు, దేశం నలుమూలల నుంచి 35మంది వేద పండితులు, పరిశోధకులు పాల్గొన్నారు.

శ్రీరామలో పూర్వ విద్యార్థుల సమావేశం



పూర్వ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్‌రెడ్డి

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ఐక్యం-2024 పేరుతో పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమం శనివారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందకుమార్‌రెడ్డి విచ్చేసి పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యనభ్యసించి పలు హోదాలలో ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు కళాశాలలో ఐక్యం-24 పేరుతో కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కళాశాల అధినేత మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడంలో కళాశాల యాజమాన్యం ముందుటుందన్నారు. సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయచంద్ర తదితరులుపాల్గొన్నారు.

మోసం తప్ప మేలు చేయని ద్రోహి బాబు

- టీడీపీలో ఎంతకాలం పనిచేసినా ప్రజలు ఆదరించరు
- జగనన్న సంక్షేమం, అభినయ్ అభివృద్ధికి ఆకర్షితులయ్యాం
- టీడీపీ నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరిక
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూమన



టీడీపీ నాయకురాలు జ్యోతి, పుష్పకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూమన

తిరుపతి మంగళం: చంద్రబాబు ప్రజలను మాయ మాటలతో వంచించడం తప్ప ఎలాంటి మేలు చేయని ద్రోహి అని 33వ డివిజన్‌లో టీడీపీ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేసిన నాయకురాలు వేలూరు జ్యోతి మండిపడ్డారు. 15ఏళ్లుగా ప్రజలకు మంచి జరుగుతుందన్న ఆలోచనతో టీడీపీ జెండా మోస్తున్నానని, అయితే చంద్రబాబు ప్రజలకు అబద్ధాలు, మాయమాటలు చెప్పి మోసగించడం తప్ప ప్రజలకు ఏనాడూ మంచి చేసిన పాపానపోలేదన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ సీపీలో ఉంటే ఎంతో గౌరవంగా ఉంటుందన్న నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నామన్నారు. తిరుపతి 33వ డివిజన్‌లో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి సమక్షంలో టీడీపీ నాయకురాలు వేలూరు జ్యోతితో పాటు పుష్ప, మరో 50మంది వైఎస్ఆర్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జగనన్న సంక్షేమ పథకాలు, తిరుపతిలో భూమన అభినయ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి తాము ఆకర్షితులైనట్టు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ, కార్పొరేటర్ దూదికుమారి, నాయకులు దూది శివరాయల్, మధుబాల, బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్‌రాయల్, పద్మజ, విజయ, విజయరాయల్ పాల్గొన్నారు.

అన్నమయ్య గొప్ప సామాజిక వేత్త



మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ మాజీ వీసీ ఆచార్య భూమన కుసుమకుమారి



సంకీర్తనలు గానం చేస్తున్న అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు

తిరుపతి కల్చరల్: భగవంతుని దృష్టిలో మనుషులందరూ సమానమేనని తన సంకీర్తనల ద్వారా చాటి చెప్పిన తాళ్లపాక అన్నమయ్య గొప్ప సామాజిక వేత్త అని శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య భూమన కుసుమకుమారి తెలిపారు. అన్నమాచార్య కళామందిరంలో చేపడుతున్న అన్నమయ్య 521వ వర్ధంతి కార్యక్రమాలు శనివారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య కుసుమకుమారి మాట్లాడుతూ అన్నమయ్య-సామాజికత అనే అంశంపై ఉపన్యసించారు. అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రానికి చెందిన ఉపన్యాసకులు డాక్టర్ సౌజన్య అన్నమయ్య-నైతికత అనే అంశంపై ఉపన్యసించారు. నెల్లూరు క్లాసికల్ తెలుగు సెంటర్ పరిశోధకులు డాక్టర్ లోకేశ్వరి మాట్లాడుతూ వెంగమాంబపై అన్నమయ్య ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య సంకీర్తనల గానం

శనివారం సాయంత్రం విశాఖపట్నంకు చెందిన హరిత సిస్టర్స్, గ్రంధి సాయికృతి బృందం ఆలపించిన సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. రాత్రి 7 గంటలకు హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి తిరుమల బృందం ప్రదర్శించిన గాత్ర కచేరీ శ్రవణానందకరంగా సాగింది. దీనికి ముందు ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు మధుసూదనరావు బృందం ఆధ్వర్యంలో చేపట్టిన సంగీత గానామృతం ప్రేక్షకుల హృదయాలను రంజింపజేసింది.

కులం కాదు.. అభివృద్ధిని చూడండి



ఆత్మీయ సమావేశాలకు హాజరైన కో-ఆపరేటివ్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు, స్కూల్ ఉపాధ్యాయులు



విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

- మీ కోసం పనిచేసే సేవకుడిని అవుతా
- ఓట్లు కోసం టిడిపి, జనసేన చెప్పే మాటలు నమ్మకండి
- ఆత్మీయ సమావేశాల్లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో కులాలను కాకుండా అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులతో, 41వ డివిజన్ నాయకులు, ప్రజలతో, రాఘవేంద్రనగర్‌లోని ఇండియన్ ఫార్చ్యున్ స్కూల్, చైతన్య స్కూల్ ఉపాధ్యాయులతో శనివారం భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. తిరుపతి రూపురేఖలు మార్చాలన్న ఉద్దేశంతో రాజకీయ భవిష్యత్తుపై ఆలోచించలేదని, ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచించలేదని, కేవలం అభివృద్ధే లక్ష్యంగా రాత్రింబవళ్లు శ్రమించానన్నారు. గత ప్రభుత్వాలు రాజకీయం, ఓట్లు పడవన్న భయంతో ఎన్నడూ తిరుపతి అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. అయితే తాను వాటిని ఆలోచించకుండా నగరంలో 22 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి ప్రజలతోపాటు వాహనదారులకు స్వర్గధామంగా మార్చామన్నారు. హైదరాబాద్‌కు ట్యాంక్ బండ్ ఎలాగో తిరుపతికి వినాయకసాగర్ అలా అని చెప్పుకునేలా అభివృద్ధి చేసి నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతున్నామన్నారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోక అవస్థలు పడుతున్న 22ఏను రద్దు చేయించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. తిరుపతిని క్లైం ఫ్రీ సిటీగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టామని, దాంతో పాటు ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే శ్రీవారి భక్తులు సైతం ఆశ్చర్యపోయేలా పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గెలిచిన తర్వాత ఐదేళ్లల్లో అందరిచేత శభాష్ అనిపించుకునేలా మరింతగా అభివృద్ధి చేసి చూపుతానని హామీ ఇచ్చారు. అయితే రానున్న ఎన్నికల్లో కేవలం ఓట్లు కోసం కులాలను అడ్డం పెట్టుకుని నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పి ప్రజలను మోసగించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు వస్తారని వారిని నమ్మవద్దని హెచ్చరించారు. ఇన్నేళ్లూ కనిపించని ప్రజలు ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి మీకు అవి చేస్తాం, ఇవి చేస్తామంటూ మాయమాటలు చెబుతారన్నారు.

ముస్లింల ఇఫ్తార్ సమ్మేళనం



మాట్లాడుతున్న స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే బాబు



మక్కా మసీదులో ఇఫ్తార్ విందు చేస్తున్న ముస్లిం పెద్దలు

తిరుపతి కల్చరల్: అత్యంత పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని హలీం నేషన్ ఇలియాస్, ఎస్‌కే.జానీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎస్‌టీవీ నగర్‌లోని మక్కా మసీద్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు హాజరయ్యారు. రంజాన్ వేడుకల నేపథ్యంలో ఈద్గాలో ముస్లింలు ప్రార్థనలు చేపట్టడంతో ప్రతి ఏటా మున్సిపల్ కార్పొరేషన్ ఇందుకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తోందని ఎస్‌కే బాబు తెలిపారు. అయితే ఈ ఏడాది ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈద్గా రంజాన్ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయలేమని కార్పొరేషన్ అధికారులు స్పష్టం చేశారన్నారు. దీనిపై తాము భూమన కుటుంబం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే భూమన కుటుంబం రంజాన్ ప్రార్థనల కోసం ఈద్గాలో అవసరమైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు ఎస్.ఖాదర్‌బాషా, షాదీమహల్ చైర్మన్ గఫూర్, కార్పొరేటర్ కోటూరి ఆంజనేయులు, చాంద్‌బాషా, షాబుద్దీన్, ఇస్మాయిల్, సర్దార్, మసీద్ పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలకు ప్రతీక రంజాన్



సమావేశంలో మాట్లాడుతున్న రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం

తిరుపతి కల్చరల్: భక్తి శ్రద్ధలకు, ఉపవాస దీక్షకు ప్రతీక రంజాన్ పండుగ అని రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం తెలిపారు. రాస్ మహిళా పొదుపు సంఘాల గౌరవార్థం రాస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ముందస్తు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. హజరత్ మౌలానా మునవర్ ప్రార్థనతో 6.28 గంటలకు ఆహార నియమాలు పాటించి ఇఫ్తార్ ప్రారంభించారు. నవభారత్ సేవా సమాజ్ ప్రధాన కార్యదర్శి రహమతుల్లా, రాస్ మహిళా పొదుపు సంఘాల సంచాలకుడు వి.నాగరాజు, రాస్ సిబ్బంది కరుణాకర్, బాలాజీ, నాగేశ్వర్, సత్యనారాయణ చౌదరి, నాగరాజు, రామాంజులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా చెరువు ఆక్రమణ



తిమ్మినాయుడుపాళెం వద్ద ఉన్న పాన్ చెరువులో మట్టి తోలుతున్న ట్రాక్టర్

- భూ కబ్జాలకు బరి తెగిస్తున్న ఆక్రమణదారులు
- ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

తిరుపతి మంగళం: నగర శివారు ప్రాంతాల్లో చెరువులు, కాలువ పోరంబోకు స్థలాలను కొందరు ఆక్రమణదారులు యథేచ్ఛగా ఆక్రమించేస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఎన్నికల నిర్వహణలో బిజీ బిజీగా ఉంటున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు ఆక్రమణదారులు బరితెగించి భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అర్బన్ మండలం తిమ్మినాయుడుపాళెం పాన్‌చెరువును కొందరు ఆక్రమించుకునేందుకు సిద్ధమయ్యారు. సగం చెరువులోకి గత రెండు రోజులుగా జేసీబీ, ట్రాక్టర్లతో వేస్ట్ మట్టిని తోలి చదను చేస్తున్నారు. రెండు ఎకరాల చెరువు పోరంబోకు స్థలంలో అక్రమ నిర్మాణాలకు పాల్పడ్డారు. రూ.25 నుంచి 30 కోట్లు విలువ చేసే పాన్‌చెరువును కబ్జా చేసేందుకు ఎత్తుగడ వేశారు. స్థానిక ప్రజల సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని చెరువులో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకున్నారు. మరోసారి ఇలా మట్టి తోలితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే వెంకటరెడ్డికాలనీ శివారు ప్రాంతంలోని కాలువ పోరంబోకు స్థలంలో నిర్మించిన రేకుల షెడ్లను పరిశీలించారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



ఎన్నికల విధులపై సూచనలు చేస్తున్న రిటర్నింగ్ అధికారి అదితిసింగ్

తిరుపతి తుడా: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నిబంధనలను అందరూ పాటించాల్సిందేనని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ, ఈఎస్టీ బృందాలు, పోలీస్ అధికారులతో కచ్చపి ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ అధికారులు వారివారి విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. తనిఖీలు చేసే సమయంలో ప్రూఫ్‌లు కచ్చితంగా ఉంచుకోవాలని అన్నారు. ఎవరైనా విధుల్లో అజాగ్రత్తగా వ్యవహరిస్తే కఠిర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, డీఎస్పీ సురేంద్రరెడ్డి, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, సీఐలు, వివిధ బృందాల అధికారులు పాల్గొన్నారు.

అంకురలో చిన్నారికి పునర్జన్మ



బాధిత చిన్నారితో అంకుర ఆసుపత్రి వైద్యుల బృందం

తిరుపతి తుడా: తీవ్రమైన నిమోనియా, ఊపిరితిత్తులలో రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 2 సంవత్సరాల 8 నెలల బాలిక నిహాస్వినికి అంకుర ఆసుపత్రి వైద్యులు పునర్జన్మను ప్రసాదించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీ పేర్కొన్నారు. తిరుపతిలోని అంకుర ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్లో బాధిత చిన్నారితో కలిసి ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. చిన్నారి నిహాస్విని గత కొంత కాలంగా తీవ్రమైన నిమోనియా, ఊపిరితిత్తులలో రక్తస్రావంతో బాధపడుతోందని అన్నారు. మార్చి 20వ తేదీ అంకుర ఆసుపత్రికి తీసుకువచ్చారని చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ చిన్నారికి డాక్టర్ వంశీ, డాక్టర్ పృథ్వీ, డాక్టర్ దినేష్, డాక్టర్ రామ్ మోహన్‌లతో కూడిన పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ బృందం ఆధ్వర్యంలో వైద్య చికిత్సను చేపట్టారన్నారు. ఆసుపత్రిలో పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, చైల్డ్ హై ఫ్రీక్వెన్సీ ఓసిలేటరీ వెంటిలేషన్‌లో ఉంచి అత్యధిక చికిత్స అందించామన్నారు. 5 రోజులపాటు హెచ్ఎఫ్ఓవీలో ఉంచి అత్యంత జాగ్రత్తగా వెంటిలేటర్‌పై చికిత్స అందించడంతో చిన్నారిని కాపాడినట్లు ఆయన పేర్కొన్నారు.

హంస వాహనంపై శ్రీకోదండరాముడు



హంస వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్న శ్రీరామచంద్రమూర్తి



చిన్నశేష వాహనంపై శ్రీకోదండరామస్వామి

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం రాత్రి 7 గంటలకు హంస వాహనాన్ని అధిరోహించి, విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు ముందు కదులుతుండగా, భజన బృందాల భజనలతో స్వామివారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి హంస వాహన సేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. దీనికి ముందు ఉదయం 8 గంటలకు స్వామివారి చిన్నశేష వాహన సేవ వేడుకగా నిర్వహించారు. తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ కచ్చితంగా పాటించాలి



డ్రైవర్లు,కండక్టర్లుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్న డీపీటీవో చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: ఆర్టీసీకి చెందిన ప్రతి ఉద్యోగి ఎన్నికల కోడ్ కచ్చితంగా పాటించాలని డీపీటీవో చెంగల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిరుపతి గ్యారేజ్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యారేజ్ సిబ్బందితోపాటు డ్రైవర్లు, కండక్టర్లుతో ఆయన సమీక్షించారు. మార్చి 16వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలైన విషయాన్ని గుర్తు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే వచ్చే చిక్కులను తెలియజేశారు. ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉంటున్న క్రమంలో డ్రైవర్లు, కండక్టర్లతోపాటు గ్యారేజ్ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఇంధనం పొదుపు చేయడంతో పాటు రాబడి పెంచడానికి కృషి చేయాలని తెలిపారు.

విద్యార్థిని అదృశ్యం

చంద్రగిరి: కళాశాలకు వెళ్లిన విద్యార్థిని తిరిగి హాస్టల్‌కు రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం ఎస్ఐ అనిత కేసు నమోదు చేశారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు... సత్యసాయి జిల్లా కదిరి మండలం నున్నపుగుట్ట తాండాకు చెందిన సుధాకర్ కుమార్తె మండల పరిధిలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. రోజూలాగే గురువారం ఉదయం కళాశాలకు వెళ్లిన విద్యార్థిని సాయంత్రం హాస్టల్‌కు తిరిగి రాకపోవడంతో నిర్వాహకులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. శనివారం స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఎస్ఐ అనిత కేసు నమోదు చేసి, విద్యార్థిని ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

క్లుప్తంగా

ముమ్మరంగా తనిఖీలు



కారు తనిఖీ చేస్తున్న సీఐ రాజగోపాల్

పాకాల: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని ప్రధాన రహదారుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సీఐ రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి నేపథ్యంలో తనిఖీలు చేపడుతున్నామని, తగిన రికార్డులు లేని నగదు పట్టుబడితే సీజ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నగదుతో ప్రయాణించే ప్రయాణికులు నగదుకు సంబంధించిన తగిన ఆధారాలతో ప్రయాణించాలని సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పరిపాలనే శ్రీరామ రక్ష



సన్నిహితులతో మాజీ ఎమ్మెల్సీ యండపల్లి

పాకాల: ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రానికి జగనన్న పరిపాలనే శ్రీరామ రక్ష అని మాజీ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని తలారిపల్లి, పాకాల, దామలచెరువు, మొగరాలతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పలువురు మామిడి రైతులు, నిరుద్యోగులు, ప్రజలను కలసి అనేక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుంచి రూ.2,86,236 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు పరిచారని తెలిపారు. మరోక్కసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించాలని కోరారు. కరోనా సమయంలో తమ సొంత నిధులతో చంద్రగిరికి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలకు అండగా నిలబడి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. వస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెచ్ఎం వెంకటమునస్వామి, సాయిచరణ్‌రెడ్డి, విశ్రాంత అగ్రికల్చర్ జేడీ వాసుదేవరెడ్డి, రామకృష్ణ, రవీంద్రనాథరెడ్డి, రామనాథన్ పాల్గొన్నారు.

తిరుచ్చిపై శ్రీకల్యాణ వెంకన్న



చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవను నిర్వహించి, అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపీనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్

- చంద్రగిరి మసీదుల్లో ఇఫ్తార్ విందుకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరు



శాలువాతో మోహిత్ రెడ్డిను సత్కరిస్తున్న మండల కన్వీనర్ మస్తాన్



ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: పవిత్ర రంజాన్ పండగను ప్రతి ముస్లిం సంతోషంగా జరుపుకోవాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శనివారం రాత్రి చంద్రగిరి పరిధిలోని 13 మసీదుల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులకు ముఖ్య అతిథిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లింలు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అంతే కాకుండా షాల్, టోపీతో సత్కరించారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. అల్లా దయతో, ప్రజల ఆశీస్సులతో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటవుతుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా సంక్షేమ పాలన అందిస్తారని తెలిపారు. ఉపవాస దీక్ష ముగిసే రాత్రి సమయంలో ఇఫ్తార్ విందుతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. 30 రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్షలు చేపడతారన్నారు. రానున్న రంజాన్ వేడుకలను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ ఇఫ్తార్ విందు వేడుకల్లో దాదాపు 7 వేల మంది ముస్లింలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు మస్తాన్, మసీద్ ప్రెసిడెంట్ ఎతినేషా, షేక్ సేటు, టిప్పు, ఎంపీటీసీ చంద్రమౌళిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పీసీఆర్, ఆర్ఎస్.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో భాగంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి స్వీటు తినిపిస్తున్న ముస్లింలు

అభివృద్ధి.. సంక్షేమమే ధ్యేయం



చెవిరెడ్డి లక్ష్మిను సత్కరిస్తున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధు రెడ్డి



జగనన్న చేసిన మేలును మహిళకు వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- తిరుచానూరులో మీతోనే..మీ మోహిత్
- పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి(తిరుచానూరు): ప్రతి పల్లెలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన చేశారని, చంద్రగిరి అభివృద్ధికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కట్టుబడి శాయశక్తులా చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మోహిత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని చెవిరెడ్డి లక్ష్మి అభ్యర్థించారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీమణి మధురెడ్డి, చెవిరెడ్డి లక్ష్మికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆమెను దుశ్శాలువతో సత్కరించారు. తదుపరి ప్రతి ఇంటికీ వెళ్లి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు రూ.900 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం, తుడా నిధులతో వందలాది సీసీ రోడ్లు నిర్మించామన్నారు. గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా భవనాలు, హెల్త్ క్లినిక్‌లు, ధ్యాన మందిరాలు, సమావేశ మందిరాలు నిర్మించి పంచాయతీ రూపురేఖలు మార్చామన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నాడు–నేడు పథకంతో పాఠశాలలో అత్యంత సుందరమైన భవనాలను నిర్మించామన్నారు. చెవిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను ఆదుకుందని ఆయన వెల్లడించారు. కరోనా సమయంలో, వరదల సమయంలో, పండుగలు వచ్చిన, ప్రజలకు కష్టాలు వచ్చినా వ్యక్తిగతంగా ఆదుకొని చెవిరెడ్డి కుటుంబం ఆదరించిందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కనబడుతోందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, మునీంద్ర, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మీ, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



ఎంపీడీఓ కార్యాలయం ఏఓకు రాజీనామాలను అందిస్తున్న వెంకటపతినగర్ వలంటీర్లు

- టీడీపీ నేతల వేధింపులు తట్టుకోలేక నిర్ణయం
- వెంకటపతినగర్ పంచాయతీలో కీలక పరిణామం
- సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించుకుని విధుల్లోకి వస్తాం...

తిరుపతి రూరల్: టీడీపీ నాయకులు, సానుభూతిపరుల వేధింపులు తట్టుకోలేక వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. ఎన్నికలు ముగిసే వరకు వలంటీర్లు ఫించన్లు, రేషన్ బియ్యం పంపిణీలో పాల్గొనవద్దనే ఆదేశాలపై వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం వెంకటపతినగర్ సచివాలయానికి సబంధించి శనివారం 10 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామాను తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయం పరిపాలనాధికారి పిచ్చిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ప్రజాసేవ కోసం తమకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్‌గా అవకాశం కల్పించినట్లు చెప్పారు. రాత్రి, పగలు తేడా లేకుండ తమ శక్తి మేర ప్రజలకు విశేష సేవలు అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా పేదలు, బడుగు, బలహీనవర్గాల ప్రజలు వలంటీర్ల సేవలతో గతంలో ఎన్నడూ లేనంతగా పారదర్శకమైన సేవలను పొందారని గుర్తు చేశారు. అయితే చంద్రబాబు తొత్తులు, టీడీపీ నాయకులు వలంటీర్లపై కక్ష సాధింపుతో తమను సామాన్య ప్రజల సేవకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకుల సూటిపోటి మాటలు, వేధింపులు తాళలేకే రాజీనామాలు చేసినట్లు తెలిపారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుంటాం....

ఇప్పటి వరకు వలంటీర్లుగా ప్రజలకు సేవలు అందించడమే చూశారని, రాజీనామాల తర్వాత తాము ఎలాంటి ప్రభావం చూపించగలమో చంద్రబాబు, వాళ్ల గ్యాంగ్ చూస్తారని రాజీనామాలు చేసిన వలంటీర్లు పేర్కొన్నారు. ఇప్పుడు తాము స్వేచ్ఛా జీవులమని, ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొంటామని, సీఎంగా జగనన్నను, చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఎన్నికల తర్వాత మళ్లీ ప్రజా సేవకు వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మంగళంలో నలుగురు, తనపల్లిలో ఒకరు

తిరుపతి రూరల్ మండలంలో వలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మంగళం–1 సచివాలయం పరిధిలో నలుగురు, తనపల్లిలో ఒకరు, వెంకటపతినగర్‌లో 10 మంది మొత్తం 15 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు.

అమ్మవారి సేవలో సీఎస్ జవహర్‌రెడ్డి



అమ్మవారిని దర్శించుకుని ఆలయం నుంచి వెలుపలకు వస్తున్న సీఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, వీజీఓ బాలిరెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ గోవిందరాజన్ స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారిని కుంకుమార్చన సేవలో దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

తలకోన ప్రాజెక్టు అవసరాన్ని గుర్తించాలి

భాకరాపేట: తలకోన ప్రాజెక్టు అవసరాన్ని గుర్తించి ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని తలకోన నీటి సాధన కమిటీ అధ్యక్షుడు మార్లే శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం తలకోన ప్రాజెక్టును తీసుకొస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్రాంతంలోని రైతులు వ్యవసాయాన్ని మరింతగా చేయాలంటే తలకోన జలాలను చెరువులకు మళ్లించాలని కోరారు. కె.కుమార్ రెడ్డి, రెడ్డిప్రసాద్, చంద్రబాబు పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

చంద్రగిరి: కళాశాలకు వెళ్లిన విద్యార్థిని తిరిగి హాస్టల్‌కు రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం ఎస్ఐ అనిత కేసు నమోదు చేశారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు... సత్యసాయి జిల్లా కదిరి మండలం సున్నపుగుట్ట తాండాకు చెందిన సుధాకర్ కుమార్తె మండల పరిధిలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. రోజులాగే గురువారం ఉదయం కళాశాలకు వెళ్లిన విద్యార్థిని సాయంత్రం హాస్టల్‌కు తిరిగి రాకపోవడంతో నిర్వాహకులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. దీంతో విద్యార్థిని ఆచూకీ కోసం వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ అనిత కేసు నమోదు చేసి, గాలిస్తున్నారు.

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక



ముస్లింలతో కలసి ఇఫ్తార్ విందు స్వీకరిస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు

రామచంద్రాపురం: ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నెన్నూరులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖరరెడ్డి, కోఆప్షన్ మెంబర్ రాజేంద్రప్రసాద్, యశ్వంత్, కోటి, శ్రీకాంత్‌రెడ్డి, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, దినేష్, ఎంపీటీసీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నయ్యను ఆశీర్వదించండి



మంగళం రణధీర్‌పురంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజకవర్గంలో అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు, మోహిత్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళం రణధీర్‌పురం గ్రామ పంచాయతీలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆ పంచాయతీ సర్పంచ్ లీలావతి, పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలోనూ హర్షిత్‌రెడ్డికి స్థానిక ప్రజలకు హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ నీరాజనం పలికారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ మంచి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వండి.. తండ్రికి తగ్గ తనయుడిగా జగనన్న పాలనలో మరోసారి అందరికీ మంచి చేయడానికి మీ ముందుకు వచ్చాడంటూ ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను అభ్యర్థించారు. గతంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మంచి , మేలు మరిచిపోమని, మోహిత్‌రెడ్డి తమ ఇంటి బిడ్డగా హక్కున చేర్చుకుని అత్యంత మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతి గడపలోని ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. పేదల సంక్షేమం, అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని, చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలను ఎప్పటికీ మరువలేమని రణధీర్‌పురం పంచాయతీ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి మంచి చేయడం మాత్రమే తెలిసిన మోహిత్ రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆదరించాలన్నారు. గత ఐదేళ్లుగా గ్రామంలో సంక్షేమం, చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ వివరించారు. సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి అధికారం ఇస్తే పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తారన్నారు. చంద్రగిరి నుంచి చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనంతగా అభివృద్ధి చేసి చూపుతారన్నారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరి కంటే ముందుగా వచ్చి అండగా నిలిచే మోహిత్‌రెడ్డిని మే 13న జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, గుండ్రాజు శివశంకర్‌రాజు, మల్లెమొగ్గల ఉమాపతి, రజాక్, మహ్మద్‌కాసీమ్, రమేష్, సతీష్, మురళి, సురేంద్ర, భాస్కర్, సోమశేఖర్‌రెడ్డి, కుమారి, ధనమ్మ, మురుగ, సుధాయాదవ్ పాల్గొన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సేవలు వినియోగించుకోండి

చంద్రగిరి: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నూతన శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శాఖ మేనేజర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి పట్టణం పాతపేట ధర్మరాజుల ఆలయ సమీపంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నూతన శాఖను శనివారం ప్రారంభించారు. స్థానిక ఖాతాదారులతో బ్యాంకు ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకలాపాలు మొదలు పెట్టారు. ఆయన మాట్లాడుతూ తక్కువ వడ్డీ రేట్లుతో రైతులకు, చిన్న, పెద్ద వ్యాపారస్తులకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణాలకు వాహనాల కొనుగోళ్లకు దీర్ఘకాలిక రుణాలు అందించనున్నట్లు చెప్పారు. బంగారు ఆభరణాలపైన సరసమైన వడ్డీరేట్లతో లోన్ ఇస్తామన్నారు. త్వరలో లాకర్ సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. ముఖ్య అతిథులుగా విశాలాక్షి జనార్దన్‌రెడ్డి, బ్లూ ల్యాండ్ అధినేత నరేంద్రనాథ్ రెడ్డి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్లస్టర్ హెడ్ ముని శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనతో హెచ్‌డీఎఫ్‌సీ నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఖాతాదారులు

జగనన్న పాలనతో మరింత సంక్షేమం

- ప్రతి పల్లె జగనన్నకు అండగా నిలుస్తోంది
- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యే గెలిపిస్తే మరింత లబ్ధి
- మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి మంజుల



సర్పంచ్ గంగులమ్మతో కలసి ఏజీపల్లి దళితవాడలో పర్యటిస్తున్న చెవిరెడ్డి మంజుల



వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తూ...

చంద్రగిరి: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకన్నా మరింతగా అభివృద్ధి చేసి, ఎన్నికలకు వస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని, మరోసారి ఆయన్ను గెలిపించుకుంటే మరింత సంక్షేమాన్ని మనం పొందవచ్చునని చెవిరెడ్డి మంజుల అన్నారు. మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కొటాల పంచాయతీలోని సర్పంచ్ గంగులమ్మ, మునికృష్ణ ఆధ్వర్యంలో ఏజీ.పల్లి, పాండురంగయ్య గారిపల్లిలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకు పట్టం కట్టాలని, చంద్రగిరి ఎమ్మెల్యే తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

చరిత్రలో నిలిచిపోయేలా చంద్రగిరి అభివృద్ధి

సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో చంద్రగిరి చరిత్రలో నిలిచిపోయేలా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించారని చెవిరెడ్డి మంజుల అన్నారు. నాలుగు దశబ్దాల తర్వాత సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టించిన ఘనత చెవిరెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, రోడ్లు, మంచినీటి ఆర్‌ఓ ప్లాంట్లు, కమ్యూనిటీ హాళ్లు, మహిళా భవనాలు, రచ్చబండలు, బెంచీలు ఇలా అనేక అభివృద్ధి పనులను చేపట్టారన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు, ప్రకృతి నష్టాల్లో చెవిరెడ్డి కుటుంబం ప్రజలకు అండగా నిలిచిందని ఆమె గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఆయన తనయుడు ప్రజలకు సేవలను అందిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయన్ను గెలిపించాలని కోరారు. మోహిత్‌రెడ్డి లాంటి యువకుడిని మనం గెలిపించుకోవడం ద్వారా మరింత సంక్షేమం చేకూరుతుందని, యువ మేథోశక్తితో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధు మురళినాయుడు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాయకులు మేడసాని బాబ్జీ నాయుడు, పట్టాభి నాయుడు, విరుపాక్షి ప్రసాద్ రెడ్డి, మేడసాని ప్రవీణ్ నాయుడు, రమేష్ రెడ్డి, బేబి తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణకు చెక్



చెరువును ఆక్రమించి వేసిన రోడ్డు

తిరుపతి రూరల్: చెరువు ఆక్రమణకు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వేసిన స్కెచ్‌కు గ్రామస్తుల సహకారంతో అధికారులు చెక్ పెట్టారు. వివరాలు.. తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం పంచాయతీలో సర్వే నంబర్ 599లో ఎగువ చెరువు ఉంది. దాదాపు 100 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువుపై తాజాగా రియల్ వ్యాపారులు కన్నేశారు. చెరువుకు అనుకుని కొంత మేర పట్టా భూములు ఉన్నాయి. ఆర్‌సీపురం మండలం నడవలూరుకు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి 1.30 పట్టా భూమిని కొనుగోలు చేశాడు. అయితే ఆ భూమికి దారి లేకపోవడంతో సదరు వ్యాపారి చెరువు మధ్యలో దిగువ రామాపురం వరకు దాదాపు 40 అడుగుల మేర రాత్రికి రాత్రే రోడ్డు వేసేశాడు. రోడ్డుకు ఆనుకుని దాదాపు రూ.4 కోట్ల విలువ చేసే దాదాపు 2 ఎకరాల చెరువును ఆక్రమించేందుకు ప్లాన్ వేశాడు. దీన్ని గుర్తించిన కుంట్రపాకం, దిగువ రామాపురం గ్రామస్తులు వెంటనే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్ఐ శివకుమార్ స్పందించారు. వీఆర్ఓ బాబ్జీ, రెవెన్యూ సిబ్బందితో కలిసి చెరువులో వేసిన రోడ్డును పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా వేసిన రోడ్డును ధ్వంసం చేశారు. జేసీబీలతో కందకాలను తీశారు. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ శివకుమార్ హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చంద్రగిరి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి నూర్ జంక్షన్ పై ఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... రేణిగుంటకు చెందిన రవి ద్విచక్ర వాహనంపై చిత్తూరు వెళ్లాడు. పనులు ముగించుకుని శుక్రవారం అర్ధ రాత్రి రేణిగుంటకు పయనమయ్యాడు. చంద్రగిరి బైపాస్ ఓవర్ బ్రిడ్జి వద్ద ఆగి ఉన్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రవి తలకు తీవ్ర గాయం కావడంతో 108 వాహనంలో తిరుపతి రుయాకు తరలించారు.